# ప్రజాజ్యోతి
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 15 | జూన్ | 2025 | పేజీలు: 4






### డిగ్రీ చివరి విడత
## అడ్మిషన్లు ప్రారంభం
### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, జూన్ 14(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ మరియు చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమ య్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి ..మిగతా 2లో

### ఖానాపూర్ నియోజకవర్గంలో
# స్థానిక పోరుకు సిద్ధం
### పట్టు కోసం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పార్టీల వ్యూహం



ఖానాపూర్ జూన్ 14 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క వచ్చే నెలలో పక్కా స్థానిక ఎన్నికల సమరం అన్న ప్రకటనతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు వ్యూహాన్ని తలపెడుతున్నారు నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్న దాంట్లో ఎలాగైనా స్థానిక పోరులో తమ పార్టీ జెండా ఎగరవేయాలని గత అసెంబ్లీలో స్వల్ప ఓట్లతో ఓటమి పాలైన బిజెపి పార్టీ ఈసారి గట్టిగా పోటీనిచ్చి అధిక స్థానికప్రజా ఎన్నికల్లో స్థానాలను కైవసం చేసుకునేందుకు స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ కుమారుడు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ ఇదే నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఎక్కువ శాతం ఈ ప్రాంతం వైపే గెలుపు కోసం పార్టీ వర్గాలు కార్యకర్తల ద్వారా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది తామే తప్పక గెలుస్తామన్న ధీమాలో బి ఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు మాజీ మంత్రి వర్కింగ్ పార్టీ అధ్యక్షులు కేటీ రామారావు ప్రియ మిత్రునిగా పేరు ఉన్న జాన్సన్ నాయక్ ఓటమిపాలు కావడంతో ఈ నియోజకవర్గానికి ఇన్చార్జిగా అంటిపెట్టుకొని ఎలాగైనా స్థానికఎన్నికల్లో గెలవాలన్న ధీమాలో ఎదుటి పార్టీలకు దీటుగా అభ్యర్థులు నిలపాలన్న కాంక్షతో ఉన్నారు ఇక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే బొజ్జపటేల్ పోరు బిడ్డగా ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి ప్రచారం చేసి ధీటైన అభ్యర్థుల కోసం కసరత్తు ప్రారంభించారు ఈ దరిమిల సంస్థ గత పార్టీ ..మిగతా 2లో



### ప్రజా సేవే
# ప్రధాన ఎజెండా
### చెన్నూరు ప్రజల ఆధరాభిమానాలు మరువలేనివి
### అన్ని వర్గాలలోనూ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా
### మైనింగ్ కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**ప్రజాజ్యోతి జూన్ 14(చెన్నూరు)** చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటూ ఎలాంటి అక్రమ వ్యాపారాలకు తావు లేకుండా ప్రజలకు సేవకులుగా ఉంటూ వారి మన్ననలు పొందడమే తన లక్ష్యమని కార్మిక ఉపాధి శాఖ, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా చెన్నూరు పట్టణానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. పదవులు ముఖ్యం కాదని, నియోజకవర్గ ప్రజలందరూ నాపై ఎంతో నమ్మకంతో నన్ను గెలిపించినందుకు రుణపడి ఉంటానని, అదే విధంగా అభివృద్ధి చేసి నిరూపిస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఈ ప్రాంతం నుండి ప్రతిరోజు వేలాది లారీల అక్రమ ఇసుక రవాణా జరుగుతుండేదని, తాను గెలిచిన తర్వాత అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేశానని అది దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి తనకు మైనింగ్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించారని అన్నారు. నియోజకవర్గంలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషిచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కాక వెంకటస్వామిని నియోజకవర్గ ప్రజలు ఎంతగానో అభిమానించి కేంద్ర మంత్రి వరకు అవకాశం కల్పించారని అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గ ప్రజల ఆధార అభిమానాలు తమ కుటుంబం పై ..మిగతా 2లో

### స్పందన
## అపారం
# పరిష్కారమే అనుమానం

ఆదిలాబాద్ జిల్లాలో రెవెన్యూ సదస్సులు

ఆర్డీవో, కలెక్టర్ లకు అప్పీల్ అంటూ చేతులు ఎత్తేస్తున్న అధికారులు

గత తహసిల్దార్ లు చేసిన త ప్పిదాలకు ఇబ్బందులు పడు తున్న రైతులు

తప్పు చేసిన తహసిల్దార్ లపై చర్యలు శూన్యం

భూ సమస్యల పై కార్యాల యా ల చుట్టూ తిరుగుతున్న రైతులు

రైతు సదస్సులు నామ మాత్ర మే అంటున్న రైతులు




2

### పిడుగుపాటు బాధితులకు
# మెరుగైన చికిత్సలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా
పిడుగుపాటుకు గురై
రిమ్స్‌లో
చికిత్స పొందుతున్న
బాధితుల పరామర్శ
వారి ఆరోగ్య పరిస్థితిని
డైరెక్టర్ జైసింగ్
రాథోడ్‌ను
అడిగి తెలుసుకున్న జిల్లా
కలెక్టర్ రాజర్షి షా



3



## ఉద్యోగానికి ఎంపికైన యువకుడినీ సత్కరించిన గజానంద్ నాయక్

నార్నూర్ జూన్ 14(ప్రజా జ్యోతి) కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికై ట్రైనింగ్ కు వెళ్తున్న నార్నూర్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ అశోక్ కుమారుడు రాథోడ్ విజయ్ ను లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీస్సులు అందించారు. ఆయన వెంట విటిడిఏ చైర్మన్ దిగంబర్ ఆడే, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ సుభాష్ రాథోడ్, దళిత రత్న మహేందర్, జిల్లపల్లి రమేష్,హెల్త్ సూపర్వైజర్ సంజయ్ ఆడే, జిల్లాపల్లి గణేష్, సీనియర్ పాత్రకేయులు విజయ్ చాలుర్కర్, పాముదారి శ్రీనివాస్,తిరుమలేష్, అజ్మీరా కమల్, జాదవ్ దేవిదాస్,గుంజ చిన్నయ్య, భీమయ్య, రెడ్డి, సమద్ తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య 6గురిపై కేసు నమోదు

### ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్

ఖానాపూర్ జూన్ 14( ప్రజా జ్యోతి )




పెళ్లి జరిగిన మూడు నెలల నుండే అదనపు కట్నం కోసం అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన దండగుల శైలజ ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు శనివారం మధ్యాహ్నం పాతఎల్లాపూర్ లో గల ఒక రేకుల షెడ్డు లో మృతురాలు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తల్లి ఫిర్యాదు మేరకు 6గురి పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు

## ఖానాపూర్ నియోజకవర్గంలో స్థానిక పోరుకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

కార్యవర్గాన్ని సైతం త్వరలో పూర్తిచేసి ప్రజల్లో మెలిగే తత్వంతో పాటు సేవకు అంకితమైన వ్యక్తులను స్థానిక పోరులో నిలిపి గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తో పాటు పార్టీ వర్గాలు బహటంగా వ్యాఖ్యానిస్తున్నారు రానున్న స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ కౌన్సిలర్ల ప్రజాపోరులో ముఖ్యంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం జన్నారం పెంబి దస్తురాబాద్ ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాల్లో గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల తీరును సమీక్షించుకొని గెలుపును సాధించే వ్యక్తులను నిలిపేందుకు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు వ్యూహం పన్నుతున్నారు.

## ప్రజా సేవే ప్రధాన ఎజెండా

మొదటి పేజీ తరువాయి...

అలాగే ఉన్నాయని, భవిష్యత్తులో అలాగే ఉండాలని, చెన్నూరు పట్టణాన్ని రోల్ మోడల్ తీర్చిదిద్దుతానని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పోడు భూముల సమస్య ఉందని ముఖ్యమంత్రి తో మాట్లాడి బాధితులకు తగిన న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో చెన్నూరు కోటపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన అపారం.. పరిష్కారమే అనుమానం

**ఆదిలాబాద్ జిల్లాలో రెవెన్యూ సదస్సులు**

**ఆర్డీవో, కలేక్టర్ లకు అప్పీల్ అంటూ చేతులు ఎత్తేసైతున్న అధికారులు**

**గత తహసిల్దార్ లు చేసిన త ప్పిదాలకు ఇబ్బందులు పడు తున్న రైతులు**

**తప్పు చేసిన తహసిల్దార్ లపై చర్యలు శూన్యం**

**భూ సమస్యల పై కార్యాల యా ల చుట్టూ తిరుగుతున్న రైతులు**

**రైతు సదస్సులు నామ మాత్ర మే అంటున్న రైతులు**



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14, (ప్రజా జ్యోతి) రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కరించేందుకు ప్ర భుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులకు జిల్లాలో మంచి స్పందన లభి స్తోంది. ఎన్నో ఏళ్లుగా రైతులు భూసమస్యలతో అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కొం దరు ఎమ్మార్వో లు అనేక అవి నీతి అక్రమాలకు పాల్పడి భూ ముల వ్యవహారంలో ఇష్టా రా జ్యంగా వ్యావహారించారు.దీం తో సమస్యలు మరిన్ని పెరిగి పోయాయి. భూ సమస్యల తో అనేక మంది రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. కాసుల కు కక్కుర్తి పడి తహ శీ ల్దార్ లు చేసిన తప్పిదాలు రై తులు అనుభవించాల్సి వస్తుం ది. ఇప్పటికే అనేక మంది రైతు లు ఆర్డీవో, కలేక్టర్, ఐటిడిఏ కార్యాలయాల చుట్టూ తిరుగు తూ ఉన్నారు. చుట్టూ ప్రదక్షిణ లు చేస్తునే ఉన్నారు. ఒక తహ సిల్దార్ చేసిన తప్పిదాన్ని, మ రో తహసిల్దార్ సరి చేయడం లేదు. ఆర్డీఓ, కలేక్టర్,ఐటిడిఏ దగ్గరకు వెళ్లాలని ఉచిత సల హాలు, సూచనలు ఇస్తూ చేతు లు దులుపుకుంటున్నారు. దీర్ఘ కాలికంగా రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిం చాలని ప్రభుత్వాలు మారిన ప్పుడల్లా కొత్త కొత్త పథకాలతో ప్రజల ముందుకు అధికార యంత్రంగంను పంపి స్తున్నా రు. అయినప్పటికీ భూ సమ స్యలు మాత్రం పరిష్కారం కావ డం లేదు. గతంలో పట్వారిలో వ్యవస్థ వల్లే భూ అక్రమాలు పెద్ద ఎత్తున జరుగు తున్నాయ ని గ్రహించిన బిఆర్ఎస్ ప్రభు త్వం పట్వారి వ్యవస్థను పూర్తి గా తీసివేసింది. అయినప్పటికీ ఆ భూముల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అధికారులు ప్ర భుత్వ యంత్రాంగం ఆ వ్యవస్థ ను మరింత పెంచి పోషిస్తుంది. కానీ ప్రక్షాళన చేయడానికి ముందుకు రావడం లేదు. కొత్త కొత్త పథకాలతో భూ సమస్య ల పరిష్కారం పేరుతో ముందు కు వస్తోంది. అయినప్పటికీ సమస్యలు ఏమాత్రం పరిష్కా రం కావడం లేదు. మరిన్ని స మస్యలు పెరిగిపోతున్నాయి. అక్రమార్కులు, భూదందాలకు పాల్పడుతూనే ఉన్నారు. అధి కారులకు అంతో ఇంతో చేతి వాటం చూపిస్తూ భూములను పెద్ద మొత్తంలో తమ ఆధీనం లోకి తీసుకుంటున్నారు. భూ స్వాములు మరింత భూస్వా ములు, ధనికులు అవుతూనే ఉన్నారు. పేదవారు పేదవారు గానే మిగిలిపోతున్నారు. భూ మి కోసం ఎంత పోరాటం చేసి నా వారికి ఫలితాలు కనిపించ డం లేదు. కనీసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ అక్కడ చే తులు చిల్లిగవ్వలేక, కోర్టుల చుట్టూ తిరగ లేకా అనేకమంది కోర్టు లను ఆశ్రయించలేక పో తున్నారు. తమకు న్యాయం జరుగుతుంది కదా అంటూ ప్ర భుత్వాలు పెట్టే కొత్త అవ కా శాల చుట్టూ ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినప్పటికీ సమస్య లకు పరిష్కారం లభించడం లే దు. కొత్తగా అధికారంలోకి వ చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లో కనీసం తమ సమస్యలు పరి ష్కారం అవుతాయని అనేక మంది రైతులు భావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే తృత్వంలో ప్రతి మంగళవారం, శు క్రవారం హైదరాబాదులో ప్ర జావాణి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అయినప్పటికీ అక్క డికి కూడా వెళ్లి ఫిర్యాదులు చే సిన వాటికి కూడా స్పందన లేదు. తిరిగి అక్కడి దరఖాస్తు లు తిరిగి స్థానిక అధికారులకు వస్తున్నాయి. ఇక్కడ న్యాయం జరుగక పోవడం వల్ల నే రైతు లు హైదరాబాద్ వెళ్లి పిర్యాదు చేసినా, స్థానిక అధికారులు అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడి భూములను గోల్మాల్ చేసిన వారికే తిరిగి దరఖాస్తు లు రావడం వల్ల ఏమాత్రం న్యాయం జరుగ లేక పోతుంది. వారు ఏ మాత్రం పరిష్కారానికి తోవచూపడంలేదు. మళ్లీ పాత కథే మొదలవుతుంది. గతం లో మావోయిస్టుల ప్రభావం వ ల్ల ఇంతగా భూ అక్రమాలు జరి గేవి కావు. నక్సలైట్లు భూ అక్ర మాలకు పాల్పడిన వారికి హె చ్చరికలు జారీ చేయడం, వారి కి దండన విధించడం వల్ల వెం టనే ఆ అక్రమార్కుడు దానిని వదులుకోవడం జరిగేది. దీంతో గ్రామీణ ప్రాంతాలలో అప్పట్లో నక్సలైట్లు, పెద్ద ఎత్తున పట్టు సాధించారు. భూ అక్రమాలను వెలికి తీయడం వల్ల నక్సల్స్ ప్రభావం మరింతగా పెరిగిపో యింది. అనేకమంది పేదలు నక్సలైట్ల కు మద్దతుగా సాను భూతిపరులుగా మారారు. నక్సలైట్ల ఆధ్వర్యంలో అప్పట్లో భూ పోరాటం సైతం జరిగింది. వందలాది ఎకరాలు కలిగిన భూస్వాముల నుండి, అక్ర మంగా పేదల నుండి లాక్కుని ఆక్రమించుకున్న భూస్వాముల నుండి భూములను లాక్కొని పేదవారికి పంచి పెట్టారు. దీం తో పేదల్లో నక్సల్స్ ప్రభావం మరింత పాతుకు పోయింది. ప్రభుత్వాలు మారిన కొలది నక్సల్స్ పై మరింత ఉక్కుపా దం మోపడం వల్ల ఆ వ్యవస్థ పూర్తిగా తగ్గిపోయింది.అయితే దీంతో మరింత అక్రమార్కుల కు ఆజ్యం పోసినట్లయింది. న క్సల్స్ వ్యవస్థ తగ్గిపోవడం వ ల్ల అక్రమార్కులు మరింత పెరి గిపోయారు. భూ అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పెరిగి పోతుంది. ధనికంగా,ఆర్థికంగా బలపడి ఉన్నవారు రాజ్యమే లుతున్నారు. భూములను పే దల నుండి ధనభలంతో అక్ర మంగా లాక్కుంటూనే ఉన్నా రు. అధికారులకు అంతోకొంత ఆశ చూపి చేతిలో ముట్టజెప్పి ఆ భూమిని కబ్జాలు చేసుకుం టున్నారు. ప్రభుత్వ భూముల ను సైతం అధికారులను తమ గుప్పిట్లోకి తీసుకొని పట్టాలు చేసుకుంటున్నారు. అదిలా బా ద్ జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభు త్వ భూములు మాయ మ య్యాయి. వేలాది ఎకరాల భూ ములు అక్రమార్కుల చేతుల్లో కి వెళ్లిపోయాయి. అంతేకాకుం డా పేదల భూములను సైతం అనేక గ్రామీణ ప్రాంతాల్లో పె త్తందారి వ్యవస్థలోకి వెళ్లిపో యాయి. అనేకమంది పేదల భూములను భూస్వాములు లాక్కున్నారు . కోర్టులకు వెళ్ల లేక ఆర్థికంగా బల హీనులుగా ఉండడం వల్ల ఏమి చేయలేక మౌనంగా ఉంటున్నారు. పేదల బలహీనతలను ఆసరగా చేసుకొని అనేకమంది అక్రమా ర్కులు పేదల భూములను అధికారులు అండదండలతో తమ హస్తగతం చేసుకున్నారు. ఎందరో మంది ఉన్నతాధికారు లు మారుతున్నా, ప్రభుత్వా లు, పాలకులు మారుతున్నా పేదల బతుకులు మాత్రం మా రడం లేదు. గ్రామీణ ప్రాంతాల లో అనేకమంది రైతులు భూ ములను కోల్పోయి నిరాశ్రయు లుగా మారిపోయారు. ఒక ప్పుడు భూస్వాములుగా ఉన్న వారు నేడు గరీబులుగా, పేద లుగా, అడుక్కునే తినే స్థితికి దిగజారిపోయారు. ప్రభుత్వం తాజాగా భూ సమస్యలు పరి ష్కరించేందుకు భూభారతి కొ త్త చట్టం రూపొందించింది. ఈ భూభారతి చట్టం కూడా అభా సు పాలవుతుంది. రెవెన్యూ వ్యవస్థను ఏమాత్రం ప్రక్షాళన చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొ చ్చింది. ఈ చట్టం కూడా అధి కారుల ముందు అభాసు పాల వుతోంది. రెవెన్యూ అధికారు లు దీనిని నీరు గారు వస్తున్నా రు. నామమాత్రంగా భూ భార తి రెవెన్యూ సదస్సులంటూ ప్రారంభించింది. ఈ సదస్సులు నామమాత్రంగా నిర్వహిస్తున్నా రు తప్ప ఇందులో రైతుల స మస్యలు, భూ సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కావడం లే దు. అదికారులు భూ సమస్య లు పరిష్కరించ లేక పోతు న్నారు. అనేకమంది తమ భూ మి తమకు దక్కుతుందని, అక్ర మార్కుల నుండి తమకు వ స్తుందని, తమకు న్యాయం జ రుగుతుందని ఎన్నో కళలు కని ఆశలు పెట్టుకుని భూ భారతి రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తులు చేస్తున్నారు. వేలా ది దరఖాస్తులు వస్తున్నాయి. రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన లభిస్తుంది. కానీ అక్కడికి వెళ్లి దరఖాస్తు ఇచ్చి న అనంతరం తిరిగి నిరాశతో వెను దిరుగుతున్నారు. ఏదో ఒక సాకు చెప్పి వెనక్కి పంపి స్తున్నారు. దరఖాస్తు సమర్పిం చినప్పటికీ అధికారులు వాటికి పరిష్కారం చూపడం లేదు. కోర్టుకు వెళ్ళమని, లేదా జిల్లా కలెక్టర్ వద్దకు, ఆర్డిఓ వద్దకు, ఐటీడీఏ పీవో వద్దకు వెళ్లాలం టూ ఉచిత సలహాలు ఇస్తూ చే తులు దులుపుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం పాలకులు, భూ సమస్యలపై ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించి, ముందు గా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళ న చేసి రెవెన్యూ వ్యవస్థలో జ రుగుతున్న అవినీతి అక్రమాల ను నిర్మూలించి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించి ప్రత్యేక సదస్సు లు నిర్వహించాలని, అప్పుడే పేదలకు పేద రైతులకు న్యా యం జరుగుతుందని మేధావు లు, విశ్లేషకలు భావిస్తున్నారు.




## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

### బెల్లంపల్లి 1టాన్ హెచ్ ఓ దేవయ్య

**బెల్లంపల్లి, జూన్ 14(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి 1టాన్ హెచ్ ఓ దేవయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.



## కేసుల సత్వర పరిష్కారానికి లోకాదలత్

### కలెక్టరు అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్14 ,( ప్రజాజ్యోతి ).** జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పలు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్‌కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం, లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో పెసచట్టం అమలు దాని ఫలితాలపై డాక్యుమెంటరీ లఘు చిత్రం చిత్రీకరణ

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14, (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వ పంచాయత్ రాజ్, గ్రామీణ అభిరుద్ధి శాఖ వి భాగము న్యూఢిల్లీ వారిచే పేస" చట్టం అమలు తీరు దా ని ఫలితాలపై ఆదిలాబాద్ జిల్లాలో ఢాకుమెంటరీ లగు చిత్రం చిత్రీకరించారు.ఊమ్మిడి ఆదిలాబాద్ జిల్లాలో నార్నూర్ మండలంలో ఏజెన్సీ ప్రాంతంలో గోండ్వానా పంచాయత్ రా యి సెంటర్ జామదా గ్రామ పం చాయతీ పరిదిలోని జామాడ, లాల్యవ్ పటేల్గూడ, పూసిగుడా అను ఏజెన్సీ గ్రామాలలో "పేస" చట్టం అమలు తీరు దా ని ఫలితాలపై ఢాకుమెంటరీ లఘు చిత్రీకరణ గత 13, 14వ తేదీలలో కేంద్ర ప్రభుత్వ పంచా యత్ రాజ్ మరియు గ్రామీణ అభిరుద్ధి శాఖ విభాగమున్యూ ఢిల్లీకి చెందిన బృందం సభ్యు లు రాంబాబు గుప్తా, సమీ ఆశ్ర ర్, మిశ్రాలు పొల్గొని లఘు చి త్రాన్ని చిత్రీకరించారు. భారత దేశంలోని 5 వ షెడ్యూల్డ్ 10 రాష్ట్రాలలో పెస చట్టం అమ లులో ఉన్న గ్రామాలలో చట్టం ద్వారా గ్రామ సభకు కల్పించిన హక్కులు అదికరాలు భూమి అన్యాక్రాంత నిరోధక చట్టం (ఎల్ టి ఆర్).ఛిన్న తరహా ము డివనరుల నిర్వహన ఛిన్న తర హా ముడి వనరుల మైనింగ్ లీజు, లైసెన్సు మంజూరు.ఛిన్న తరహా అటవీ ఉత్తపతుల నిర్వహణ. ఛిన్నతరహా నీటి వనరుల యాజమాన్యం.వడ్డీ వ్యాపార నిర్మూలన,ఎక్సైజ్ మరియు లైసెన్సు మంజూరు, సంప్రదాయ వివాదాల పరిస్క రించు విదానము పై (07) రకాలైన థీమ్స్( సబ్జెక్టు) అమలు తీరు పై అన్ని రాష్ట్రాలలో జరు గుతున్న చిత్రీకరణలో భాగంగా "సంప్రదాయ వివాదాల పరి ష్కరించుట, సంప్రదాయ వివాదాల పరస్కరించు విదాన ము " అను థీమ్ కి "జమడా పెస గ్రామ సభ" ద్వారా చందూరి గ్రామానికి చెందిన జుగ నాక యేశ్వంత రావు, వారి భా ర్య మద్య ఏర్పడిన గొడవ (గత రెండు సంవత్సరాల వరకు ఉన్న సమస్యను సంప్ర దాయ బద్దంగా పెస గ్రామ సభ ద్వారా ఎలాంటి ఖర్చులు లే కుండా పరిస్కరించి విడివిడిగా ఉన్న కుటుంబ సబ్యులను ఏకం చేసిన "జమడా పెస గ్రా మ సభ" అను శీర్శికతో నిజ జీవితవ సంగటన పై వ్యాస వివరంగా తెలంగాణ రాష్ట్రం తరపున గత మే నెలలో మ హారాష్ట్రంలోని పూణే లో నిర్వ హించిన 10 రాష్ట్రాల నుంచి పాల్గొన ప్రతినిదుల "రైటర్ షాప్ "లో తెలంగాణ నుంచి ప్రజెంటేషన్ ఇచ్చారు.దాని లో భాగంగానే ఈ విషయాని ఒక లఘు చిత్రంగా చిత్రీకరించుట కు కేంద్ర ప్రభుత్వ పంచాయత్ రాజ్ మరియు గ్రామీణ అభివృ ద్ధి శాఖ విభాగము న్యూ ఢిల్లీ నుంచి ఇట్టి విశయాని లఘు చిత్రంగా చిత్రికరించే సభ్యుల బృందం 13.06.2025 %ు% 14. 06.2025 న జమడా గ్రామాన్ని సందర్శించి సమస్య పరిసకరిం చుటకు పాటించిన సంప్రదా య విధానమును పెస గ్రామ సభకి "పెస చట్టం ద్వారా క ల్పించిన న్యాయ బద్ధతను వివరంగా లఘు చిత్ర రూపంలో చిత్రీకరించడం జరగినది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు ఆధికా రి ఐటిడిఏ ఊట్నూర్ ఆదేశం తో, ఆర్క వసంత రావు జిల్లా పెస చట్టం కో ఆర్డినేటర్ ఆద్వ ర్యంలో గ్రామ పెద్దలు మెశ్రం దుర్గు పటేల్, గోండ్వానా పం చాయత్ రాయి సెంటర్ జిల్లా మేడి, పెస ఉపాధ్యక్షులు, మా దవి ఆనంద్ రావు, జిల్లా రా యి సెంటర్ గీతధార్, గ్రామ సభ ప్రజలు, ఆత్రం పరబత రావ్, మేశ్రందేవ్ రావు, జుగ నక మాన్కు , జుగనాక ఎస వంత రావు, ఆనక రామ రావు, సలాం మనకి రావు , మ హిళ సబ్యులు, ఆత్రం పర్బత బాయి, జుగనాక భీంభాయి , ఆశ, అంగన్వాడీ టీచర్ ప్రాజె క్టు ఆధికారి ప్రాజెక్టు ఆధికారి నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### సర్టిఫికెట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఒకరికి రక్తదానం చేస్తే ప్రాణం కాపాడిన వారం అవుతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసి న రక్తదాన శిబిరాన్ని జిల్లా కలె క్టర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ రక్తదానం అనేది అన్ని దా నాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవ సరం అవుతుందో ఎవరికి తెలి యదన్నారు. ప్రమాదాల బారి న పడిన సమయంలో గర్భిణీ లకు,తలసేమియా కొన్ని రకా ల ఆపరేషన్ల కు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, జిల్లాలో గొప్పగా చెప్పుకోవాలంటే స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎం తో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వ చ్ఛంద సంస్థలు ముందుకు వ స్తున్నాయని, జిల్లాలో ఉన్నస్వ చ్ఛంద సంస్థలు రక్తదానం శిబి రాలు నిర్వహించటం అత్యవ సర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని ఆన్నారు.తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్ని ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల లోని బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలో మొదటి స్థానం లో ఉందని, అందుకు స్వచ్ఛంద సంస్థల కీలక పాత్ర ఎంతో ఉం దని తెలిపారు. స్వచ్ఛంద సం స్థలు రక్తదాన శిబిరాలు నిర్వ హించడం వల్ల రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ కు గొ ప్ప పేరు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వచ్చిందని, ఈ సం దర్భంగా కలెక్టర్ కొనియాడా రు. రక్తదానం పై మరింత అవగాహన కల్పించవలసిన అవ సరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రక్తదా న దినోత్సవ సందర్భంగా స్వ చ్ఛంద సంస్థల నిర్వాహకులకు రక్తదానం చేసిన వారికి సర్టిఫికె ట్లు అందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆర్ ఎం ఓ సాయి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణ, అబ్దుల్ అజీజ్, పసుపు ల రాజు, రామచంద్రమహాత్మా, హేమావతి, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 14, (ప్రజా జ్యోతి)** రోజు రోజుకు ఆధునిక సమా జంలో సైబర్ క్రైమ్ నేరస్తులు నూతన పద్ధతులను ఉపయో గిస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్న సమయంలో అవగా హన అప్రమత్తతతోనే వాటిని అరికట్టించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ క్రైమ్ గురైన వెంటనే 19 30 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్ర దించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు డబ్బును పోగొట్టుకున్న ఎడల గోల్డెన్ హావర్ అనగా ఒక గంటలోపు సంప్రదించినట్లయితే ఎక్కువ మొత్తం డబ్బులను బ్యాంకుల లో హెూల్డ్ చేసి వాటిని తిరిగి అందించే విధంగా కృషి చేయవచ్చని, బాధితులు మోసపో యిన యెడల గంటలోపు ఫి ర్యాదు చేస్తే మరింత ప్రయోజ నం లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియాలో వేధింపుల కు గాని ఏపీకే ఫైల్స్, మొబైల్ హ్యాకింగ్, ఆన్లైన్ గేమ్స్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ అంటూ మార్కెట్లో సైబర్ నేర గాళ్లు వివిధ రకాల పద్ధతుల ను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపా రు. ప్రజలు ఎంత అప్రమత్తత తో ఉంటే అంత జాగ్రత్తగా ఉం టూ తెలియని లింకులను అప్లి కేషన్లను వాడకుండా ఉండటం మంచిదని సూచించారు. జిల్లా లో గతవారం ఐదు సైబర్ క్రై మ్ ఫిర్యాదులు అందాయని తెలిపారు. వాటిలో కొన్ని వివ రాలు పట్టణంలోని మహిళకు క్రెడిట్ కార్డు ద్వారా మహిళ అ కౌంట్ నుండి తనకు తెలియ కుండానే 15,460 రూపా యల ను పోగొట్టుకోవడం జరిగింద ని, దానిపై సైబర్ క్రైమ్ వెబ్సై ట్ లో ఫిర్యాదు చేయడం జరి గిందని తెలిపారు.ఉట్నూర్ కి చెందిన మెస్రం అశోక్ అనే వ్యక్తి ఆన్లైన్లో టాస్కుల మీద టాస్కులను కేటాయించిన సై బర్ నేరగాడు అధిక డబ్బును ఆశ చూపి తన వద్ద నుండి డ బ్బులు లాగే ప్రయత్నం చేశాడ ని అశోక్ సైబర్ క్రైమ్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేశారు . ఆది లాబాద్ పట్టణానికి చెందిన సి హెచ్ శివకుమార్ అనే వ్యక్తి టె లిగ్రామ్ లో అధిక డబ్బు అ త్యాశ చూపి ఆన్లైన్ లో అధిక లాభాలు వస్తాయని అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదా పు 5 లక్షల రూపాయలను తీ సుకొని మోసం చేసిన ఘటన లో సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేశాడని తెలిపారు.